సీఎం రిలీఫ్‌కు 2.51లక్షలు వితరణ

విశాలాంధ్ర - పలాస : ఇటీవల విజయవాడలో వరదలు సృష్టించిన బీభత్సమ్ నుంచి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు తమవంతు సహాయం పలాస ఎమ్మెల్యే శిరీషా ద్వారా పలువురు తమ సాయాన్ని 2.51 లక్షల రూపాయలు సి.ఎం రిలీఫ్ పండ్‌కు శనివారం అందజేశారు. పలాసలోని మధర్ థెరిస్సా విద్యాలయం ప్రిన్సిపాల్ వజ్జ గంగాభవానీ లక్షరూపాయలు, సాయిశిరీషా కాలేజీ ప్రిన్సిపాల్ 50వేల రూపాయలు, లయన్సు మెంబరు క్లబ్ అధ్యక్షుడు 80 వేల రూపాయలు, ఉద్దానం రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ 21వేల రూపాయలు అందించినట్లు వివరించారు.

కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం నిర్వాసితుల కాలనీ నిర్మాణానికి చర్యలు

- జెట్టీ ఏర్పాటుకు అధ్యయన కమిటి పరిశీలన

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం నిర్వాసితుల కాలనీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం నిర్వాసితులతో ఎచ్చెర్ల నియోజకవర్గం శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రానికి భూ సేకరణ పూర్తి కాగా భూమి ఆక్రమణ కాకుండా సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి వారికి సౌకర్యాలు పై కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం చీఫ్ ఇంజనీర్ ప్రసాద్ చర్చించాలన్నారు. నిదులు వచ్చిన వెంటనే రహదారులు పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించాల్సి ఉందన్నారు. తాగునీరు, రహదారి, డ్రెయినేజీ సమస్యలు గూర్చి ప్రజలు చెప్పినట్లు చెప్పారు. నిర్వాసితులకు నిర్మించబోయే ఆర్అండ్ఆర్ కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్, సచివాలయాలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీ, సైక్లోన్ సెంటర్, బస్సు షెల్టర్, పోస్టాఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రహదారులు, దేవాలయాలు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని యాజమాన్యం వివరించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో తాగునీటి అవసరాల కోసం ధర్మవరం వద్ద నున్న పెద్ద చెరువును రిజర్వాయర్ చేయడం కానీ నాగావళి నది నుండి పైపు లైన్ ద్వారా గాని అధ్యయనం చేయించి తీసుకువస్తామని శాసన సభ్యులు గ్రామస్తులు తాగునీటి కోసం అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. కోల్డ్ స్టోరేజ్, జెట్టీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. అణు విద్యుత్ కేంద్రం వస్తే కంపెనీలు వస్తాయని తెలిపారు. ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. చెన్నై, బెంగళూరు నుండి టీంల వస్తాయని జెట్టీ ఏర్పాటుకు సంబంధించి సాధ్యా సాధ్యాలను అధ్యయనం చేస్తాయని కలెక్టర్ వివరించారు. నిర్వాసితుల భూములకు సంబంధించి 21 మందికి పేమెంట్ చేయాలని శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు చెప్పగా రణస్థలం తహసీల్దార్ ఎన్.ప్రసాద్ రావు ఆర్డీవో కీ ప్రతిపాదనలు పంపడమైనదని మంజూరు అయి వచ్చిన తర్వాత పేమెంట్స్ చేస్తామన్నారు. మిగిలిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అణు విద్యుత్ కేంద్రం నిర్మాణం పూర్తి అయితే ఒక్కో ఇంటికి ఒక ఉద్యోగం అవకాశం కల్పించాలని శాసన సభ్యులు కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. అప్పారావు, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం స్పెషల్ తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం ఛీవ్ ఇంజనీర్ ప్రసాద్, రణస్థలం తహసీల్దార్ ఎన్.ప్రసాద రావు, ఎచ్చెర్ల తహసీల్దార్ ఎ. సింహాచలం మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, జి సెక్షన్ సిబ్బంది, కొవ్వాడ అణు విద్యుత్ పరిధిలోని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య దరఖాస్తులకు 25 వరకు గడువు

విశాలాంధ్ర - ఆమదాలవలస : 2024-25 సంవత్సరానికి మిషన్ వాత్సల్య పథకం లో దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ పిఓ అనురాధ తెలిపారు. నిరుపేద, నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలకు విద్య,వైద్య అభివృద్ధి కోసం నెలకు రూ.4వేలు ఆర్థిక సహాయం అందించే విధంగాఈ పథకం ఉపకరిస్తుందన్నారు. 25న ఆఖరి తేదీ అని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మార్చి 2025నాటికి 18సం" రాల లోపు ఉండాలి. తల్లి, తండ్రి కోల్పో యిన పిల్లలు, ఇతర కుటుంబాలలో నివసిస్తున్న అనాధ పిల్లలు తల్లి,తండ్రి ఇరువురికి క్యాన్సర్, ఎయిడ్స్, డయాలసిస్ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు పథకం వర్తిస్తుం దన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవా లాంటి ప్రభుత్వ పథకాలు పొందని వారై ఉండాలి అని తెలిపారు. లబ్ధిదారుని కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.72వేలు పట్టణ ప్రాంతాల్లో రూ.96 వేలకు మించకూడదు. ప్రభుత్వ పాఠ శాలల్లో, కళాశాలల్లో చదువుతున్న పిల్లలకు వర్తిస్తుంది అన్నారు. 25వ తేదీ వరకు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆమదాలవలస ప్రాజెక్టు ఆఫీసులో దర ఖా స్తుల అందించాలని కోరారు. అనాధ పిల్లలు ఉంటే సంబంధిత అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుర్తించి దరఖాస్తు చేసుకునే విధంగా వారికి సహక రించాలని గ్రామాలలోని నాయకులను కోరారు.

పల్లెలకు పండగొచ్చింది

విశాలాంధ్ర - కవిటి : గ్రామాల అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈ మేరకు పలు గ్రామాల్లో అభివృద్ధి కార్య క్రమాలకు భూమి పూజ చేస్తున్నామని మండల కూటమి నాయకులు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని వరక, కుసుంపురం, బల్లిపుట్టుగ, మాణిక్యపురం గ్రామాల్లో అధికారులు నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మండల కూటమి నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతు న్నదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, మణిచంద్ర ప్రకాష్, ఎస్‌వి.రమణ, సంతోష్ కుమార్ పట్నాయక్, బార్ల చిన బాబు, బాసుదేవ రౌలో, రంగరౌలో, బాస్ దేవ్ ప్రధాన్, కోరాడ లక్ష్మి, ఏపీఓ టీ మోహన రావు, టెక్నికల్ అసిస్టెంట్లు శ్యాం సుందర్, దివ్య, ఖితోరొ దొలాయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించి జడ్జి

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్రమైన హిరమండలం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు సమీపంలో గల కస్తూరి బాగాంధీ బాలికల విద్యాలయం ను శనివారం కొత్తూరు జడ్జి ఎస్ మణి సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులతో మాటా మంతి కలిపి వారి తరగతి గదులను, ఆహార పదార్థాలను, మరుగు దొడ్లను, స్కూల్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. అలాగే కేజీబీవీ కీ సంబంధించిన పలు రికార్డ్ లను తనిఖీ చేశారు. విద్యార్థునిలకు ఎటువంటి లోపం రాకుండా చూసుకోవల్సిన బాధ్యత ఉపాధ్యాయునిలు, సిబ్బంది పై న ఉందని ప్రిన్సిపాల్ సంపత్ రావు కృష్ణ వేణి అన్నారు. విద్యార్దునిల విద్యా శక్తి సామర్థ్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ కృష్ణా వేణి, సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మరణించిన పలు కుటుంబాలకు కృష్ణ చైతన్య పరామర్శ

విశాలాంధ్ర - జలుమూరు : నరసన్నపేట నియోజక వర్గం జలుమూరు మండలం వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులకు నరసన్నపేట నియోజకవర్గం వైసీపీ పార్టీ నాయకులు, పోలాకి జిల్లా ప్రాదేశిక సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య మంగళవారం పరామర్శించారు. అందవరం పంచాయతీ రామకృష్ణాపురం లో ఇటీవల మన్నించిన కరగాన అసిరినాయుడు కుటుంబాన్ని, సంతలబలి మరణించిన బైరి రామారావు కుటుంబ సభ్యులను, ఎర్రన్నపేట కూన సింహాచలం కూన లక్ష్మం నాయుడుపేట కూన వీరమ్మ, బాబాజీ పేట పాలకొల్లు మనమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అలాగే పాగోడు చెన్నై వలస గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న వారిని పరామర్శించారు. ఆయనతోపాటు ఎంపీపీ వాన గోపి, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ఏఎంసీ చైర్మన్ మొజ్జాడ శ్యామల రావు మండల ప్రత్యేక ఆహ్వానితుల పైడి విట్టల్ రావు తమ్మినేని రమణ, చల్లవానిపేట ఎంపీటీసీ ప్రతినిధి పోగోటి విజయ్ కుమార్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలోనే ఐదేళ్ల పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం

- కూటమి ప్రభుత్వం పల్లె పండుగల్లో చేసిందేమిటి

- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ సూటి ప్రశ్న

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండగ వారోత్సవాల కార్యక్రమాన్ని, గత వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసిపి సర్కార్ ఐదేళ్లపాటు నిర్విరామంగా కొనసా గించిందని వైసీపీ యువ నాయకుడు తమ్మి నేని చిరంజీవి నాగ్ అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తామేదో గొప్పగా గ్రామాల అభివృద్ధికి ఏదో చేస్తున్నట్లు గొప్పలు చెప్పు కోవడం తగదని అన్నారు. శనివారం తన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో పూర్తి స్థాయి గ్రామ పాలనలకు అవసరమయ్యే నిర్మాణాలను పూర్తి చేసామన్నారు.గ్రామ సచివాలయాలు, వెల్నెస్ సెంటర్లు,రైతు భరో సా కేంద్రాలు వంటి నిర్మాణాలను పూర్తి చేస్తా మన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటు గా నాడు నేడు కార్యక్రమంలో భాగంగా బడు ల రూపురేఖలను మార్చామన్నారు. ప్రజలకు నేరుగా డిబిటి ద్వారా రెండు లక్షల 50 వేల కోట్లు వారి అకౌంట్లో జమ చేసామన్నారు. ప్రతి గ్రామ%శీ% లో సచివాలయం సిబ్బంది నియామకంతో పాటు, ప్రతి వార్డుకు ఒక వాలంటీర్ వ్యవస్థను తీసుకు వచ్చామన్నా రు. వీటన్నింటినీ బ్యారేజ్ వేస్తే గత ఐదేళ్లుగా తాము పల్లెల్లో పండగ వాతావరణం నెలకొ ల్పామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 3000 ఉన్న పెన్షన్ ను 4000కు పెంచి, లబ్ధి దారుల్లో సగం మందికి పాతరేసారని విమ ర్శించారు. చంద్రబాబు నాయుడు తీసుకువ చ్చిన కొత్త మద్యం పాలసీ కేవలం కూటమి నేతలకు ఆదాయ వనరుగా మిగిలిందన్నా రు. కొత్త మద్యం పాలసీ వలన 15,000 మంది సిబ్బంది రోడ్డున పడ్డారని తెలిపారు. వీరి కుటుంబాల ఉసురు రాష్ట్ర ప్రభుత్వానికి తగలక మానదన్నారు. అప్పట్లో 120 రూపా యల బ్రాండ్ ను 250 రూపాయలకు అమ్మ కాలు చేస్తున్నారంటూ గగ్గోలు పెట్టిన నాటి నాయకులు, ప్రస్తుతం వాళు ఇప్పుడు చేస్తు న్నది ఇదే అన్నారు.పాత సీసాలో కొత్త సార మచ్చుగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవికుమార్ మాజీ స్పీకర్ తమ్మినేని సీతా రాం పై చేసిన విమర్శలు అర్థరహితం అన్నారు.రాజకీయాల్లో హుందాతనం అల వాటు చేసుకోవాలని హితవుపలికారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మంత్రి వర్గంలో చోటు దక్కక ఫ్రస్టేషన్ కు గురైన స్థానిక శాసనసభ్యుడు, నోటికి వచ్చిన రీతిలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా మాట్లాడటం తగదన్నారు. 45 ఏళ్ల తమ్మినేని సీతారాం రాజకీయ జీవితంలో పదవులు వాటంతట అవే వెతుక్కుని వచ్చాయని గుర్తు చేశారు. ప్రభుత్వ విప్ గా ప్రారంభమైన అతని ప్రస్థా నంలో, పలు శాఖలకు మంత్రిగా, స్పీకర్గా పనిచేసే వాటికి వన్నెతెచ్చారన్నారు. ఆము దాలవలస నియోజకవర్గం అభివృద్ధి తమ్మినేని సీతారాం హయాంలోనే జరిగిందన్నారు. మద్యం సిండికేట్ లో మాజీ స్పీకర్ ఉన్నట్లు శాసనసభ్యుడు చేసిన విమర్శలు నిరూపిం చాలని కోరారు. ప్రతి గ్రామంలో ఎవరు ఎన్ని రోడ్లు వేశారు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇసుక పాలసీలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్,సుప్రీంకోర్టు అనుమతులు ఇవ్వలేదంటూ పేర్కొన్న శాసనసభ్యుడు, వందలాది సంఖ్యలో లారీలతో ఇసుక ఎలా అక్రమంగా రవాణా చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. సగం నిర్మాణంలో ఆగిపోయిన బలసల రేవు వారిధిని పూర్తి చేయాలన్నారు. బెదిరింపు లతో ఎన్నాళ్లు రాజకీయాల్లో కొనసాగలేమని ఆయన స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్ర మంలో అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పొన్నాడ చిన్నారావు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం అందజేత

విశాలాంధ్ర - కవిటి : ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి జగతి మాజీ సర్పంచ్ గంతి దశరది కుమా రుడు గంతి మోహన రావు ఆపన్న హస్తం అందజేసి తమ ఉదా రత చాటుకున్నారు. జగతి గ్రామ పంచాయతీలో గల బట్టివానిపాలెం గ్రామం లో చీకటి హేమరాజు సాధారణ మత్స్యకార కుటుంబం రోజు వారీ కూలిగా జీవనం గడుపుతున్న తరుణంలో అనుకోని పరిస్థితిలో అబ్బాయి చీకటి మదన్ కు రక్త హీనత వ్యాధి సోకి కుటుంబంకు కష్టాల్లో నెట్టింది. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుండడంతో దాతలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా గంతి మోహనరావు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా మదన్ను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తుఫాన్ హెచ్చరిక

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఈ నెల 22,23వ తేదీల్లో తుఫాన్ వచ్చే అవకాశాలున్నాయని ముందస్తు జాగ్రత్త వహించాలని, తీర ప్రాంత గ్రామాల ప్రజలు తుఫాన్ షెల్టర్‌లో ఉండాలని తహశీల్దార్ డి.సీతారామయ్య అన్నారు. శనివారం గుణుపల్లి, మెట్టూరు, బైపల్లి, చినవంక గ్రామాల్లో ఆయన పర్యటించారు. తుపాన్ షెల్టరులో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని విఆర్‌వోలకు సూచించారు. ఆయనతో పాటు విఆర్‌వో టి.వెంకటరావు, ఇందిరాప్రియదర్శినిలు ఉన్నారు.

జాతీయ రైతు సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మందస : రైతు సమస్యలపై ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడ ఎంబివికెలో జరుగు జాతీయ సదస్సులను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు పిలుపునిచ్చారు. శనివారం మందసలో మట్ట ధర్మారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు, కేరళ రాష్ట్రం అమలు చేస్తున్న రైతు అనుకూల విధానాలు, దేశవ్యాప్తంగా మద్దతు ధరల చట్టం ఆవశ్యకత, విద్యుత్ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెస్తున్న సంస్కరణలు తదితర అంశాలపై చర్చిస్తామని తెలిపారు. జీడి పంటను కేంద్ర ప్రభుత్వం పంటల మద్దతు ధరల జాబితాలో చేర్చాలని, పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, అల్లాడ తాతయ్య, ఎన్.చిన్నవాడు, ఎం.బైరిలు పాల్గొన్నారు.

మేకలు, గొర్రెలకు డీ వార్మింగ్ డ్రగ్ పంపిణీ

విశాలాంధ్ర - జలుమూరు : మారుమూల ప్రాంతాల్లో ఉన్న మేకలు గొర్రెలకు నులిపురుగు నివారణ కోసం పలువురుకు మందులు పంపిణీ చేశారు. శనివారం జరిగిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సారవకోట గ్రామంలో జరుగుతున్న డీవార్మింగ్ కార్యక్రమాలలో పాల్గొని పలువురు లబ్ధిదారులకు బాటిల్స్‌ని అందజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక రాయితీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధికార పార్టీ ప్రతినిధి ధర్మాన. తేజ్ కుమార్, పశుగణ పర్యవేక్షణ శాఖ సహాయ సంచాలకులు మందలోకనాదం, స్థానిక అధికారులు, పాలకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణి స్కూల్లో మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థుల యొక్క నైపుణ్యత కొరకు జూపిటర్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ టెస్ట్ ను శనివారం పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాణి, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ ఈ పరీక్ష 4వ తరగతి నుండి ఏడవ తరగతి వరకు 72 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్ష నుండి మెరిట్ విద్యార్థులకు తీసి తదుపరి సోంపేట జరిగే స్క్రీనింగ్ టెస్ట్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. దానిలో సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులకు జిల్లాస్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్ కు పంపించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ప్రస్తుత పోటీ పరీక్షల్లో ఇటువంటి సైన్స్ అండ్ మ్యాచ్ ఒలంపియాడ్ వంటి వాటిలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మేధాశక్తి పెరుగుతుందని తద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ బిందు మాధవి విద్యార్థులకు తెలియజేశారు.

పూడిలంక బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం పూడిలంక గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణకాంత్‌ను పలాస ఎమ్మెల్యే శిరీషా కోరారు. శనివారం విజయవాడలో పంచాయతీరాజ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్దాన ప్రాంతంలోని కిడ్నీ ప్రభావిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించడంతో పాటు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి తాగునీటి సమస్య పరిష్కారానికి, వజ్రపుకొత్తూరు మండలం పూడిలంక గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం ఆ వినతిపత్రంలో కోరారమని ఆమె శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ సుజలదార శుద్దజలాన్ని మళ్లీ ప్రారంభించాలని, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి 8 ఎంఎంటి తాగునీరు అవసరమని, తాగునీటిని ఉద్దానం రక్షిత పథకం నుంచి అందించాలని కోరామని పేర్కొన్నారు. పూడిలంక గ్రామానికి నలువైపుల ఉప్పుటేరు ఉండడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనుక బ్రిడ్జి ఏర్పాటు పూర్తి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నామని తెలిపారు.

అధైర్యపడవద్దు... అండగా ఉంటాం

టీడీపీ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతిశంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : విద్యతోనే ఉన్నత శిఖరాలను అందుకోగలమని అధైర్య పడవద్దని అండగా ఉంటామని ఓ నిరుపేద విద్యార్థికి శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ భరోసా కల్పించారు. నగరంలోని విశాఖ ఏ కాలనీలో ఉన్న టిడిపి కార్యాలయంలో రొంగలి శివాజీ అనే ఎంబిబిఎస్ విద్యార్థికి రూ. 1,50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా స్వాతి శంకర్ మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. విజయనగరం జిల్లా ఎస్కోట మండలం సీతంపేటకు చెందిన గొంగళి శివాజీకి శ్రీకాకుళం జిల్లా ఏకలవ్య బృందం నుంచి రూ. 44 వేలు, జస్ట్ డూ ఇట్ బృందం రూ 1.6 లక్షలను అందించారు. ఈ మొత్తం రూ 1,50,000 స్వాతి శంకర్ శనివారం ఎంబిబిఎస్ విద్యార్థి శివాజీకి అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ తన ఉన్నత చదువుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్లె మురళి సీనియర్ మేనేజర్, గేదెల మోహన్రావు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్, గేదెల గోవిందరావు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజ శంకర్, బైరి మాజీ సర్పంచ్ ఎందు చిన్నారావు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి చేయూత

విశాలాంధ్ర - కవిటి : శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ వ్యవస్థాపకులు ఇందిరా దేవి జన్మదినం సందర్భంగా శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంతో నిరుపేద విద్యార్థికి చేయూతగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారం కవిటి గ్రామానికి చెందిన నర్సిపురం అవినాష్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం మహారాజా కాలేజ్ విజయనగరంలో చదువుతున్నాడు. ఆ పేద విద్యార్థికి మూడవ విడతగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు సమక్షంలో విద్యార్థి తల్లి అయిన నర్సిపురం సత్యవతికి 50 వేల రూపాయలు నగదు అందజేశారు.ఈ విద్యార్థికి ఉన్నత చదువులకు పూర్తిగా భరోసా శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ వారు కల్పిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, బెందాళం వెంకటేశ్వర రావు, బెందాళం రమేష్, పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు, బెందాళం కామరాజు,పోల్లాయి లక్ష్మణమూర్తి, పోల్లాయి ఉమా మహేష్, ఆరంగి రాజు, భావన రవి, మొగిలిపురి సీతారాం, మొర్రి గోపి, మొగిలిపురి నాగేశ్వరరావు, పోల్లాయి వాసు, రంగారావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సారవకోట మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలాన్ని మండల స్థాయి నేతల సంపూర్ణ సహకారంతో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దు తానని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సారవకోట మండలం కుమ్మరిగుంట పంచా యతీ వివిధ గ్రామాల్లో శనివారం రహదారులకు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ అధికారంలో ప్రధాన రహదారులనే పట్టించుకోలేదని ప్రజలు గుర్తు చేసుకోవాలని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి నిర్మాణం చేపట్టాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు మంజూరు చేశారని ఆయన అన్నారు. కిడిమిరోడ్డు నుండి స్వాయ్యపేట ఎస్టీ విలేజ్ కు 65 లక్షలతో, కిడిమి రోడ్డు నుండి సింగవలస గ్రామానికి 60 లక్షలతో నిర్మించునున్న రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని మరింత నెరవేరుస్తుందని అన్నారు. మండలంలో అనేక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సంపూర్ణ సహకారంతో ఈ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. ఆయనతోపాటు మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర అధికార పార్టీ బీసీ సెల్ కన్వీనర్ ధర్మాన తేజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, మండల ప్రాథమిక సభ్యురాలు చిన్నాల శైలజ, ఆ పార్టీ నేతలు మూకళ్ల చిన్నయ్యా మాస్టర్, సాదు కృష్ణారావు, మండలా అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, తాసిల్దార్ కే జయలక్ష్మి, మండల స్థాయి అధికారులు, మండల స్థాయి పార్టీ నేతలు పాల్గొన్నారు.

తిలారు రైల్వే స్టేషన్ సమస్యలను పరిష్కరించండి

కేంద్రమంత్రికి విన్నవించిన మాజీ ఎంపీపీ తర్ర

విశాలాంధ్ర - జలుమూరు : మండలం తిలారు రైల్వే స్టేషన్‌ని అభివృద్ధి పరంగా ముందుకు తీసుకువెళ్లాలని ఎక్కడ ఉన్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోటబొమ్మాళి మాజీ ఎంపీపీ, తిలారు టిడిపి నాయకులు తర్ర రామకృష్ణ శనివారం కేంద్ర విమానాయా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కలసి వినతి పత్రం అందజేశారు. అనేక సంవత్సరాలుగా అభివృద్ధిలో తిలారు రైల్వే స్టేషన్ వెనుకబడిందని పురాతన ఆగే రైలు తప్ప నూతనంగా ప్రవేశపెట్టిన రైళ్లు ఆగడం లేదని తెలిపారు. విశాఖ బ్రహ్మపూర్, భువనేశ్వర్ బెంగళూరు ప్రశాంతి ఎక్స్ప్రెస్ ఇక్కడ నిలుపుదల చేసి అభివృద్ధికి సహకరించాలని రామకృష్ణ కోరారు. రైల్వేస్టేషన్లో గతంలో గిడ్డంగి ఉండేదని అది నేలమట్టం చేశారని రైల్వే గోడౌను మంజూరు చేయాలని ఆయన కోరారు. మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ సంబంధిత అధికారులకు పరిశీలన పంపించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రామకృష్ణ అన్నారు.

అడవికొత్తూరు పాఠశాలకు రూ.10 వేల విరాళం

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం అడవి కొత్తూరు ఎంపీపీ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి వైసిపి జిల్లా కార్యదర్శి భూర్లె శ్రీనివాస్ రావు తన వంతు వితరణగా పది వేల రూపాయలు అందజేశారు. ఫోన్ పే ద్వారా ఈ మొత్తాన్ని హెచ్ఎం వెంకటరమణ అందజేశారు. విద్యార్థుల ఆట వస్తువులు కొనుగోలుకు ఈ మొత్తాన్ని ఉపయోగిస్తాం అని హెచ్చఏం అన్నారు.

IN THE HONOURABLE COURT OF JUNIOR CIVIL JUDGE, at ICHAPURAM
I.A 105/2024 in O.S. 31/ 2024

Between :
CANARA BANK
Rep.by its Branch Manager, Ichapuram
----- Petitioner / Plaintiff
And
1. Buragapu Ramesh (Died)
2. Buragapu uneetha
3. Buragapu Rushi
4. Buragapu Sujan
(Being 3 & 4 are minors, represented by the mother and natural guardian no: 2)
---- Respondents/ Defendants

PUBLICATION

Whereas it is deemed necessary by the orders of the Honourable Court of Junior Civil Judge at Ichapuram, vide sep arate orders in I.A 177/2024 dated 27.09.2024, that the service of summons to the Respondents / Defendants in I.A 105/2024 filed by the Petitioner / Plaintiff, that you No: 2 of the Petition, to act as Guardian on behalf of you No:3 and No:4 of the Petition as a legal representative in a suit for recovery of money from you No: 1 to No: 4, by way of a publication for substitute service of summons for your no: 1 to 4 in I.A 105/2024 and in O.S 31/2024, and req uired to attend the Honourable Court of Junior Civil Judge at Ichapuram on 24-10-2024in person or through your proper representation by engaging an Advocate on vakalat failing which the case against you No: 1 to No: 4 shall be decided ex-parte in your non-appearance or absence.

// By Order//
Junior Civil Judge's Court, Ichapuram
Sri R.DEVRAJ REDDY, Advocate, Ichapuram

వాయుగుండం ప్రభావం తప్పదా?

- తీరప్రాంతాలను పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈఓ

విశాలాంధ్ర-పోలాకి : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరో రెండు రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశాలు ఉండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుటాహుటిన శనివారం జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రాజు రామన్ కొత్తరేవు డీఎల్ పురం గుప్పిడిపేట తదితర గ్రామ తీర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తీర ప్రాంతాలు మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని సూచించారు. మరో ప్రక్క రైతులు గుండెల్లో గుబులు వరి పంట పొట్ట దశలో చేతికొచ్చిన పంట ఏమవుతుందో అనే భయం రైతులుకు పట్టుకుంది. ఈయనతో పాటు ఎంపీడీవో రవికుమార్ ఉన్నారు.

జిల్లాలో అక్టోబరు 21 నుండి 31వ తేదీ వరకు పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు

జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా నిర్వహించే పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు సోమవారం నుండి అట్టహాసంగా ప్రారంభంకానున్నాయని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శనివారం ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను, త్యాగాలను కొనియాడుతూ ఈ స్మారకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. ఈనెల 21 వ తేదీ నుండీ 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ స్మారకోత్సవాలు నిర్వహించనున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసును గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ స్మారకొత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలు... ఈ నెల 21 ఉదయం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమర వీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించనున్నారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పోరాటమే గాక విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు అర్పించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన జంక్షన్లు, పబ్లిక్ ప్రదేశాల్లో అమర వీరులను స్మరిస్తూ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు.

భారీ ఓపెన్ హౌస్ ప్రదర్శన... 21 తేదీన జిల్లా కేంద్రంగా ఎస్పీ కార్యాలయం లోను అదేవిధంగా అక్టోబరు 21 నుంచి 31 తేదీలలో ఎచ్చెర్లలోని పోలీసు కళ్యాణ మండపంలో పోలీసులు ఆయుధాలు, పరికరాలు, సాధనాలు మరియు సాంకేతిక ఉపకరణాలతో ఓపెన్ హౌస్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులు,ప్రజలకు అవగాహన చేయనున్నారు. అలాగే సబ్ డివిజన్/సర్కిల్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్ల స్థాయిలో కూడా ఓపెన్ హౌస్ నిర్వహణ జరుగుతుంది.

పోలీస్ అమరవీరుల స్వగ్రామల సందర్శన... ఈనెల 22 నుంచి 30 తేది మద్య రోజులలో జిల్లాలోని పోలీసు అమర వీరుల గ్రామాల సందర్శన. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమరలైన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ జ్ఞాపికలను అందజేస్తారు. అమర వీరుల సేవలను వివరించడం. డిఎస్పీ స్థాయి పోలీసు అధికారులు మరియు సిబ్బంది పోలీసు అమర వీరుల గ్రామాలు/పట్టణాలు సందర్శించ నున్నారు. వారు చదివిన పాఠశాలు/కళాశాలకు వెళ్లి అమరుల ఫోటోలు పెట్టి నివాళులు అర్పించేలా సూచించడం... అమర వీరుల గ్రామంలో ఏదైనా పాఠశాల లేదా రోడ్డు, తదితర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు సూచనలు ఇవ్వడం, పోలీసు అమర వీరుల చేసిన గొప్ప పనుల వివరించి వారి ఫోటోలకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి సేవలను కొనియాడనున్నారు.

వక్తృత్వపు, వ్యాస రచన పోటీలు నిర్వహణ... సైబర్ నేరాల అరికట్టేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై 24 వ తేదిన శ్రీకాకుళం, 25 తేదిన కాశీబుగ్గ, 26వ తేదిన టెక్కలి సబ్ డివిజన్ ల పరిధిలో వ్యాసరచన వక్తృత్వపు పోటీలు విద్యార్థులకు నిర్వహించ నున్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలు/కళాశాలల్లోని విద్యార్థులకు చర్చా వేదికలు,వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు పోలీసు అధికారులు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షించుటలో పోలీసుల పాత్ర అనే అంశంపై పోలీస్ సిబ్బందికి వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు 24వ తేదిన టెక్కలి,25 తేదిన ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది, 26వ తేదిన శ్రీకాకుళం, 27వ తేదీన కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలలో నిర్వహించనున్నారు.

దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలు ప్రదర్శన... 26, 27వ తేదీల్లో మూడు సబ్ డివిజన్ లలో దేశభక్తిని తెలిపే ఓపెన్ థియేటర్ లలో సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తులను అణచివేస్తూ త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శింపనున్నారు.వన్ డే, వన్ హెరామ్ థియేటర్, వన్ షో కార్యక్రమంలో భాగంగా 23,25 తేదీల్లో టెక్కలి, 26,30 తేదీల్లో కాశీబుగ్గ, 28, 29 తేదీలలో శ్రీకాకుళం సబ్ డివిజన్‌లో నిర్వహించడం జరుగుతుంది జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన దేశభక్తి చిత్రాలు ప్రదర్శిస్తారు. పోలీసు బ్యాండ్ షోలు, పోలీసు వాయిద్య బృందాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే పాటలు ఆలపించనున్నారు.

బ్లడ్ డొనేషన్ శిబిరాల నిర్వహణ... బ్లడ్ డొనేషన్ క్యాంప్ లను 28వ తారీఖున శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయం, 29వ తారీఖున టెక్కలి సబ్ డివిజన్ 30 తారీఖున కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని నిర్వహించనున్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని రక్తదానం చేయనున్నారు. అన్ని సబ్-డివిజన్లలో పోలీసుల కుటుంబాలకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారు

సెమినార్, ఉపన్యాసాలను : 29 వ తేదీన ప్రముఖులు డీఎస్పీలు, సీఐలు పోలీసుల త్యాగాలపై ప్రముఖ వ్యక్తుల ద్వారా సెమినార్/ ఉపన్యాసాలను నిర్వహించడం జరుగుతుంది.

అమర వీరుల కుటుంబ సభ్యులలో ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం 30 తేదీన పోలీసు అమర వీరుల కుటుంబాల్లోని ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం చేయడం,వారి సేవలను ప్రశంసించనున్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం : 31వ తేదీన జిల్లా కేంద్రంగా "రాష్ట్రీయ ఏక్తా దివస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం యూనిట్ రన్, సాయంత్రం కొవ్వొత్తులను ప్రదర్శిస్తు ర్యాలీ నిర్వహించనున్నారు. ఇవేగాక పోలీసు అమర వీరుల త్యాగాలను గురించి తెలియచేస్తూ స్థానిక వార్తాపత్రిక ఎడిషన్లలో వారి చిత్రాలను ప్రచురించడం జరుగుతుంది.ఈ నెల 31వ తేదీన పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు ముగియనున్నాయి.

జాబ్ కార్డు మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించండి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జాబ్ కార్డు మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హత ఉన్న వారికి జాబ్ కార్డు మంజూరు కాలేదని ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం 18 సంవత్సరాలు నిండినవారు రూరల్, అర్బన్ లో ఎంతమంది ఉన్నారు, అలాగే ఛానల్ పనుల నిర్వహణపై ఆరా తీశారు. మండలాల వారీగా మంజూరు చేసిన జాబ్ కార్డులు, నిర్దేశిత లక్ష్యాలు సాధించిన ప్రగతిపై ఆరా తీశారు. గ్రామ సభలు నిర్వహించి జాబ్ కార్డులపై రివ్యూ నిర్వహించాలన్నారు. జాబ్ కార్డులు మంజురులో ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏపీఓపై క్రమశిక్షణా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కొండలపై పడిన వర్షపు నీరు నిలువ చేయడానికి చేపట్టిన పనులపై ఆరా తీశారు. మెలియాపుట్టి, కంచిలి, ఎల్ ఎన్ పేట, ఇచ్ఛాపురం, పొందూరు, వజ్రపుకొత్తూరు ఎపిఓలు చేపట్టిన పనులును కలెక్టర్ కు వివరించారు. వంశధార, బహుదా నదులకు సంబందించిన పెద్ద కాలువపనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేనాల్ బడ్లపై, పాఠశాల ఆవరణలో, ప్రభుత్వం కార్యాలయాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించా లన్నారు. రెండు వందల రోజులలో నిర్దేశిత లక్ష్యాలు సాధించిన ప్రగతిపై ఆరాతీసి పనుల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశారా లేదా అని అధికారులను కలెక్టర్ అడిగారు. పల్లె పండగ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వేగవంతం చేయడంతో పాటు పనిదినాలు జనరేట్ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పనులు విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులు అడిగిన 15రోజులలో పని ఇవ్వకుండా ఉన్న వారి వివరాలను డ్వామా ప్రాజెక్ట్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయాలని ఆదేశించారు. ముందుగా డ్వామా ప్రాజెక్ట్ అధికారి సుధాకర్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు వివరించారు. ఈ సమావేశంలో ఏపీడీలు, ఎపిఓలు, ఇసిలతో సహా పలువురు అధికారులు, డ్వామా సిబ్బంది హాజరైయ్యారు.

కురిసిన వర్షంతో చెరువులు తలపించిన రోడ్లు

విశాలాంధ్ర-జలుమూరు: శనివారం సాయంత్రం ఆకస్మికంగా జలుమూరు మండలం తిలారు ప్రాంతంలో శనివారం సాయంత్రం కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు చెరువులు తలపించే విధంగా తయారయ్యాయి. ఉరుములు గర్జనలు ఒక్కసారి కురవడంతో ప్రజలు భయాందోళన చెందారు. సుమారు ఇరవై ఐదు నిమిషాల పాటు కురిసిన వర్షంతో రహదారులన్నీ నీటితో మునిగే ద్విచక్ర వాహన రాకపోకలకు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు.

సిసి రోడ్లతో గ్రామాలకు మహర్దశ

విశాలాంధ్ర-నందిగాం: మండలంలోని ప్రతి పల్లెకు కూటమి ప్రభుత్వం అభివృద్ధి ఫలాలను అందజేస్తుందని మండల తెదేపా అధ్యక్షుడు పినకాన అజయ్ కుమార్ అన్నారు. పల్లె పండగలో భాగంగా మండలం ఉయ్యాల పేట గ్రామంలో సిసి రోడ్డు నిర్మించేందుకు శనివారం భూమి పూజ చేశారు. ప్రతి గ్రామం సిసి రోడ్డు రహదారులతో నిండి ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మల్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే సైలాడ గ్రామంలో కోటమ్మ అభ్యర్థుల ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత సర్పంచ్ సబ్బి జానకి రామ్, అట్టాడ సుదర్శన్ రావు, వానపల్లి భోగస్వామి, అట్టాడ రామారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

పాడి అభివృద్ధికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-నందిగాం: పాడి పరిశ్రమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని మురళీధర్ అన్నారు. మండలం దిమ్మిడిజోల లో ఏడి రవికృష్ణ నేతృత్వంలో శనివారం జరిగిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భ కోసం వ్యాధులు పట్ల అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. అనంతరం 80 గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు జయరాజు, మన్మధరావు, తెదేపా నేతలు అజయ్ కుమార్, మల్ల బాలకృష్ణ, సబ్బి జానకిరామ్, సలాన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యాలయ బోర్డ్‌కి పేరు లేదా...!

- అధికారుల నిర్లక్ష్యానికి ఐదు నెలలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన చెరువ కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. అందుకు తగినట్లుగా కార్యాలయ భవనాలు నిర్మాణం చేపట్టారు. అప్పటి ప్రభుత్వ ఆదేశాలతో కార్యాలయాల కు పేర్లతో కూడిన బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ మారిన తర్వాత ఎటువంటి పేర్లు లేకపోవటం, కొన్నింటి పేర్లు మారకపోవడం వంటి అంశాలు అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. ఈ నిర్మాణాలకు కార్యాల య పరిస్థితిని తెలియజేస్తూ బోర్డుల ఏర్పా టు చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి ఐదు నెలలు గుడుస్తోంది. ప్రతి కార్యాలయ భవ నానికి సంబంధిత శాఖ పేరుతో బోర్డును ఏర్పాటు చేస్తారు. అలాగే కార్యాలయం బోర్డుపై ప్రస్తుత ప్రభుత్వం నియమించిన పేరును పొందు పరచాల్సి ఉన్నప్పటికీ అధి కారులు నిర్లక్ష్యం కారణంగా ఇంకా పేరు బోర్డు ఎక్కలేదు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శిలా ఫలకాలు, కార్యాలయ బోర్డ్, రాజకీయ నేతల విగ్రహాలు తదితర వాటిపై ఆ నాయ కుల పేర్లను తొలగించే విధంగా ముసుగులు వేశారు. కొన్నింటిలో కొత్తగా పెయింట్ కూడా వేశారు. ఎన్నికలు పూర్తయి ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నాలుగు నెలలు గడుస్తున్న నేటికీ అధికారులలో చలనం లేదు. అప్పటి రైతు భరోసా కేంద్రాలు ఇప్పటి రైతు సేవా కేంద్రాలు వాటి పేరు కూడా మార లేదు. గ్రామ సచి వాలయాల్లో జగన్మోహన్ రెడ్డి బొమ్మ ఉన్నందున వాటిని రంగులు వేసి తొలగించారు. ఐదు నెలలు కావస్తున్న నేటికీ ఆ కార్యాలయాల పేర్లు వ్రాయలేదు. ప్రస్తుతం పెద్ద సవలా పురం గ్రామ సచివాలయంలో సంబంధిత సచివాలయం పేరు లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సుమారు ఒక్కో సచివాలయంలో 13 మంది ఉద్యోగులు ఉన్నప్పటికీ పేరు మార్పులో ఇంత నిర్లక్ష్యం తగదని గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పేర్లను కార్యాలయాలపై ఏర్పా టు చేయాలని పలువురు కోరుచున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.

సర్వ సభ్య సమావేశంలో అధికారులపై సభ్యులు ద్వజం

విశాలాంధ్ర-హిరమండలం : మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో మండలస్థాయి అధికారుల పై ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరం లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో ద్వజమెత్తారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న పనులు ఎంపీటీసీ లకు, సర్పంచ్ లకు గానీ తెలియకుండా నిర్వహిస్తున్నారని ఎంపీటీసీలు బెవర గంగాధర్, ఎల్ సావిత్రి, ఎం రజని లు ద్వజమెత్తారు. అలాగే గులుమూరు హై స్కూల్ కీ 90 శాతం నాడు-నేడు పనులు జరిగినప్పటికీ బిల్లు లు అందించలేదని ఎంపీటీసీ బెవర గంగాధర్ సభ దృష్టి కి తెచ్చారు. మండలం లో ఇంత వరకు రేషన్ డిపోల ద్వారా కంది పప్పు ప్రజలు అందడం లేదని, ధనుపురం సర్పంచ్ డి ఢిల్లేశ్వరరావు వెల్లడించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఒక ఏడాది గా అపరిశుభ్రంగా ఉన్నా పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ తల్ల శంకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం లోని కొన్ని పాఠశాలల ఆవరణాల్లో పిచ్చి మొక్కలు, అపరిశుభ్రం గా ఉంటున్నాయని జడ్పీటీసీ పి బుచ్చిబాబు సభ దృష్టి కీ తెచ్చారు. అధికారులంతా విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించుకుందామని మండల ప్రత్యేక అధికారి బి రాజ్ గోపాల్ రావు అన్నారు. మండలం నకు 20 టన్నులు కంది పప్పు వచ్చిందని సి ఎస్ డి టీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టీ మేనక, ఎంపీడీఓ ఆర్ కాశీ ప్రసాద్ రావు, తహసీల్దార్ హనుమంత్ రావు, వైస్ ఎంపీపీ లు వి సావిత్రి, ఎస్ వైకుంటరావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పవిత్రమైన విద్యార్థి దశలో పెడదారి పట్టొద్దు

విశాలాంధ్ర-పొందూరు: చదువుకున్న దశలోనే కన్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి దశగా కంకణం కట్టాలి, పవిత్ర విద్యార్థి దశలో పెడదారి పడితే జీవితం అందాకారమవుతుందని స్థానిక ఎస్సై సత్యనారాయణ విద్యార్థుల అవేర్నెస్ ప్రోగ్రాంలో వివరించారు. స్థానికు సిస్టం డిగ్రీ కళాశాలలో జరిగే కార్యక్రమంలో విద్యార్థుల దూరాల బాట్లలకు బానిశలై జీవితాలను అందాకారం చేసుకోవద్దన్నారు. ఖైనా, పాన్ పరాగ్,గుట్కాఅలబాట్లకు రోగాల పాలై ఇబ్బందులు పడ వద్దన్నారు. మైనర్ పిల్లలు టూ వీలర్స్ వాహానాలుపై ప్రయాణం చేస్తే శిక్షకు అర్హులని వివరించారు. చదువుల్లో పోటీ తత్వాన్ని అలవర్చుకుని శత శాత ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. మద్యం మాదకద్రవ్యాలకు లోబడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టం కరస్పాండెంట్ మోహనరావు, డిగ్రీ జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె పండగ కార్యక్రమం

విశాలాంధ్ర-రణస్థలం: మండలం జే ఆర్ పురం పంచాయతీ వెంకటేశ్వర కాలనీ అభివృద్ధి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రణస్థలం మండలం మాజీ డీ.జీ.ఎం. ఆనందరావు, డీ.జీ.ఎం. శ్రీనివాసరావు లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుల కార్యకర్తలు అభిమానులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కురిసిన వర్షాలకు పెరుగుతున్న పాముకాట్లు

విశాలాంధ్ర-పొందూరు: వ్యవసాయ పనుల కోసం పొలాల్లోకి వెళుతున్న రైతులకు సర్పాల ప్రమాదం వెంటాడుతోంది. మండలం లైదాం గ్రామంలో ఇటీవల రెల్లిగెడ్డకు వచ్చిన వరదలలో గ్రామ సమీపంలోని పంట పొలాల్లోకి పాములు కొట్టుకువచ్చాయి. దీంతో పొలం పనుల కోసం పొలాల్లోకి దిగుతున్న రైతులు పాముకాటుకు గురవుతున్నారు. లైదాం గ్రామ సమీపంలో వ్యవసాయ పనికోసం పొలంలోకి దిగిన జి, పార్వతమ్మ అనే మహిళా రైతుకు నాగుపాము కాటువేసింది. కుటుంబ సభ్యులు సకాలంలో ఆసుపత్రికి తరలించడం చికిత్స అందించడంతో ప్రాణాప్రాయం తప్పింది. రెండు రోజులు క్రితం కెంబూరు ఆదిలక్ష్మి అనే మహిళకు పొలంలో పాము కాటు వేయడంతో ప్రాణాప్రాయస్థితి ఏర్పడింది. పొందూరు ఆసుపత్రికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి చికిత్స అందించడంతో చావునుంచి బయటపడిందని గ్రామస్తులు తెలిపారు. రెండురోజుల్లోనే ఇద్దరు మహిళలు పొలాల్లో పాముకాటుకు గురవడంతో పొలాల్లోకి పనుల కోసం దిగాలంటే గ్రామస్తులు హడలిపోతున్నారు.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాలు లబ్ధిదారులకు శతశాతం అందజేయాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాలు లబ్ధిదారులకు శతశాతం అందజేసేలా ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన జిల్లా స్థాయి కమిటీ సమావేశం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాలు లబ్ధిదారులకు శతశాతం అందజేసేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ ఉపసంచాలకు శ్రీనివాస రావు ప్రధాన మంత్రి మత్స్య సంరక్షణా యోజన పదకం క్రింద 2022-23 చేపట్టిన పనులు లబ్ధిదారులకు అందజేసిన పథకాలు తదితర వివరాలు వివరించారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే ట్రాన్స్పాండర్స్ శత శాతం రాయితీపై మంజూరు చేయడం జరుగుతుందని. అందుకు సంబంధించి 48 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. డెవలప్మెంట్ అఫ్ క్లైమేట్ రెసిలియంట్ కోస్టల్ ఫిషర్మెన్ గ్రామాల క్రింద జిల్లాలో 3 గ్రామాల్లో 2 కోట్ల రూపాయల చొప్పున వ్యయంతో ప్రతిపాదనలు గ్రామ పెద్దలతో సంప్రదించి తయారు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సిఈఓ శ్రీధర్ రాజు, ఎల్ డి ఎం సూర్య కిరణ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ, ఎఫ్డిఓలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

టొయోటా గ్లాంజా 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : పండుగ స్ఫూర్తిని మరింత పెంచుతూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ ఈ రోజు టొయోటా గ్లాంజా యొక్క 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ కస్టమర్‌లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్-ఫిట్టెడ్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఏ) ప్యాకేజీలను ఆస్వాదించవచ్చున్నారు. ఈ పండుగ కాలంలో గ్లాన్జా యొక్క మెరుగైన శైలి, పనితీరు మరియు సౌలభ్యంతో వారి డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించ బడిందన్నారు. అధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్, అధిక ఇంధన సామర్థ్యం కలిగిన పరిమిత-ఎడిషన్ టొయోటా గ్లాన్జా రూ.20,567 విలువైన 13 ప్రత్యేకమైన టిజిఏ ప్యాకేజీతో వస్తుందన్నారు. వాహనంలో ప్రీమియం క్రోమ్, బ్లాక్ బాడీ సైడ్ మౌల్డింగ్, బ్యాక్ డోర్ గార్నిష్ క్రోమ్ మరియు ఓఆర్విఎం గార్నిష్ క్రోమ్ వంటి ప్రత్యేకమైన అంశాలు ఉన్నాయన్నారు. అదనపు సౌలభ్యం కోసం 3డి ఫ్లోర్‌మ్యాట్, డోర్ వైజర్ ప్రీమియం మరియు నెక్ కుషన్‌లు (బ్లాక్ & సిల్వర్) ఉన్నాయని, టయోటా గ్లాంజా ఫెస్టివ్ లిమిటెడ్ ఎడిషన్ అన్ని వర్గాల్ని ఆకట్టుకుంటుందని చెప్పారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వేగవంతం చేయాలి

ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎస్ వి రమణ

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు ప్రక్రియ వేగవం తం చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎస్వి రమణ కోరారు. శనివారం జిల్లా రెవె న్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఓటు నమోదుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. వాటర్ లిస్ట్ ప్రతి ఉపాధ్యాయ సంఘానికి ఒక సాఫ్ట్ కాపీ అం దించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని సరళతరం చేయాలన్నారు. తగినన్ని ఓటర్ దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉండాలి అని వివ రించారు. ఓటర్ లిస్ట్ పై గ్రీవెన్స్ కొరకు బూత్ లెవెల్ కేంద్రాల్లో అవకాశం కల్పించాలని డిఆ ర్‌ఓకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-మందస : సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు వ్యాపారులకు సేవలు అందించడానికి మందసలో యూనియన్ బ్యాంక్ ను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని శ్రీకాకుళం రీజియన్ హెడ్ ఏం.వెంకట్ తిలక్ అన్నారు. శనివారం మందసలో యూనియన్ బ్యాంక్ శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా అన్నిరకాల ఆర్థిక సేవలు అందించడం జరుగుతుందని బ్యాంక్ ఖాతా దారులకు వివిధ రకాల ఇన్సూరెన్స్ సౌకర్యము ఉంటుందని అన్నారు.శ్రీకాకుళం రీజియన్ పరిదిలో 59 బ్యాంక్ శాఖలు ఉన్నాయని రూ.7,500 కోట్లు రూపాయలతో బ్యాంక్ ఆర్థిక లావాదేవీలతో అభివృద్ధి పథంలో యూనియన్ బ్యాంక్ శాఖలు పయనిస్తున్నయని అన్నారు.మందస లో ప్రారంభించిన యునియున్ బ్యాంక్ కు ప్రజలు ,వ్యాపారులు ఆదరించాలని కోరారు.తమ బ్యాంకులో చేసిన డిపోజిట్లకు అధిక వడ్డీలు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు,రైతులకు అవసరాల కోసం ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ హెడ్ రవి,స్థానిక బ్యాంక్ మేనేజర్ ఎస్. విధ్యాదర రావు,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస రామమ్ పలాస ,ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో ఉన్న యూనియన్ బ్యాంక్ ల ఉద్యోగులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

తాడివలస ఉన్నత పాఠశాల కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు

- డివైఇఓ విజయకుమారి

విశాలాంధ్ర-పొందూరు : మండలంలోని తాడివలస ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీకాకుళం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఆర్. విజయ కుమారి అన్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ నిర్వహణలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిధులతో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో మాట్లాడుతూ భోజనం రుచికరంగా ఉండాలని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం తయారుచేయాలని సూచించారు.ఉపాధ్యాయుల డైరీలను, పాఠ్యపథకాలను, టీచింగ్ నోట్సులను పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి నెలలో తప్పనిసరిగా ఉపాధ్యాయులతోనూ, విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సమావేశం ఏర్పాటు చేసి నిరంతరం ప్రగతిని సమీక్షించాలని హెచ్ ఎం కు సూచించారు. విద్యార్థుల అపార్ నెంబర్లు అందరికీ కేటాయించాలని, సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూజారి హరిప్రసన్న, అనంతభట్లు, గోపాలరావు, రాజేంద్ర ప్రసాద్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

'వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక'

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అనే కార్యక్రమాన్ని ఈరోజు శనివారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండీ అంబేద్కర్ జంక్షన్ వరకు వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక ను సాగించారు. అంతర్జాతీయ ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ 21 మరియు ది మూమెంట్ ఇండియా ముంబై వారి సహకారం తో గ్రామ జ్యోతి సొసైటీ, స్టార్ వాకర్స్ క్లబ్, రోజెస్ సంస్థ, ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో దేశ స్థాయిలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మానవ అక్రమ రవాణా పై నిశ్శబ్ద ర్యాలీను నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మరియు మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశా మరియు పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని అన్నారు. ప్రధానంగా లైంగిక దోపిడీకి మహిళలు బాలికలు చిన్నారులే బలే అవుతున్నారు అబ్బాయిలు బలవంతపు శ్రమ కొరకు వాడబడుతున్నారు గృహంస బలవంతపు వివాహం సైనికత్వం మొదలైన వాటికోసం దోపిడీ చేస్తున్నారు. మానవ క్రమ రవాణా లేని సమాజాన్ని మనం అందరూ చూడాలనుకుంటున్నాం అందరికీ అవగాహన కల్పిస్తూ అలా జరగకుండా ఉమెన్ ట్రాఫి కింగ్ కు గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను 1098, 181 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోజెస్ సంస్థ అధ్యక్షుడు జి.వి.నాగభూషణరావు.. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ 102 ప్రతినిధులు జి. ఇందిరా ప్రసాద్, పీజీ గుప్తా, శాసపు జోగినాయుడు, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు నల్లి ధర్మారావు, ఎం.వి.మల్లేశ్వరరావు ,గిరిజన ఆశ్రమ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు వాసుదేవరావు, బి. వి. రవిశంకర్. జి. లక్ష్మీ, గుడ్ల జగ్గారావు,డాక్టర్ ఎం. వాసుదేవ్, జి. వాసుదేవరావు , ఎం. మల్లిబాబు., నల్లబాటి కృష్ణమూర్తి, పూన్న నాగభూషణరావువు, పట్నాన రామారావు మరియు గిరిజన ఆశ్రమ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.